the timbaktu collective
life, we celebrate you

టింబక్టు కలెక్టివ్

# చిన్నారి నేస్తం

సంచిక : 28 | పుటలు : 24 | మార్చి - ఏప్రిల్ 2025




ఆకర్షణీయం | ఆహ్లాదకరం | ఆసక్తికరం | అమూల్యం | అపురూపం

చిగురు

పత్రిక కోసం సహాయ సహకారాలు

సహకారం: చిగురు టీం,

ముఖచిత్రం, డిజైనింగ్: అడవి రాముడు

బొమ్మలు : బాలల సంఘాల పిల్లలు, మిళిత పిల్లలు

సంపాదకీయం :







ముద్రణ: బి.ఎఫ్.ప్రింటర్స్, పెనుకొండ.

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
9704039108

ప్రియమైన మిత్రులారా!
అందరికీ డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు.

## సంపాదకీయం

మొక్కలు బాగా నాటేద్దాం
నీరు బాగా పోసేద్దాం

ఎరువులు బాగా వేసేద్దాం
చెట్లను బాగా పెంచేద్దాం

ప్రకృతినీ పచ్చగా చేచేద్దాం
చెట్ల నీడన ఆడేద్దాం

స్వచ్ఛమైన గాలిని పీల్చేద్దాం
ఆరోగ్యంగా జీవిద్దాం

విరివిగా చెట్లు పెంచేద్దాం
పర్యావరణాన్ని కాపాడేద్దాం

ఎస్ భరత్ నాయక్. బి రమ్య
G.బాల మహేంద్ర.
సహకారం శిరీష వాలంటీర్

కృతజ్ఞతలతో...
మీ సంపాదక బృందం.

ప్రైవేట్ సర్క్యులేషన్ కోసం మాత్రమే

# ఇది నా పుస్తకం


నా పేరు:........................................

తరగతి:........................................

బాలల సంఘం:...............................

గ్రామం:........................................

మండలం:...................................





కె.హేమంత్ కుమార్, ఏడవ తరగతి,
చెరుకూరు, నెహ్రూ బాలల సంఘం.

## ఇందులో


1. గుణింతాలతో కథ : జింక...... ................05
2. సూక్తులు - పొడుపు కథలు....................06
3. మేము రాసిన కథ: వేగం......................07
4. గేయాలు........................................08
5. బొమ్మకు రంగులు వేద్దాం!.....................09
6. బాలసాహిత్యం................................10
7. జనరల్ నాలెడ్జ్: ..............................11
8. బాలల హక్కులు..... .........................12
9. బాలల హక్కులు..............................13
10. గ్రీష్మ ఋతువు ..............................14
11. పాట...........................................15




ఎస్.సాయి తనీష్, 9వ తరగతి,
వెంకటంపల్లి



హెచ్.హారిక, ఐదో తరగతి,
ఎం.కొత్తపల్లి , తెలుగు తల్లి బాలల సంఘం.


12. కథకు బొమ్మ , పాట..........................16
13. ఊహావిహారం మరియు సైన్సు .............17
14. ఇంగ్లీష్ మరియు తెలుగు కథ................18
15. లాజికల్ రీజనింగ్..........................19
16. ఇంగ్లీష్ - వింగ్లీష్..............................20
17. నేను గీసిన చిత్రం...........................21
18. నేను గీసిన చిత్రం...........................22
19. ఈత చెట్టు ( బాటనీ బాబాయి)..........23
20. పిల్లల చిత్రాలు........... ...................24




హెచ్.లల్లి , ఏడో తరగతి, రాచూరు
ఝాన్సీ లక్ష్మీబాయి బాలల సంఘం ,

the timbaktu collective
life, we celebrate you

చదవడం చాలా సులభం, పైకి వినపడేలా చదువుదాం!
మనకు చదవడం వచ్చే వరకు ఎక్కువ సార్లు చదువుదాం!



కింది గుణింతాలను కలుపుతూ పదాలను రాద్దాం!.

జ — గం ______
జ — యం ______
జ — పం ______
జ — నం ______
జ — లం ______

జీ — తం ______
జీ — వం ______
జీ — వనం ______
జీ — వితం ______

కింది పదాలను గీతలకు తగిన విధంగా రాద్దాం!

జత జడ జగం

జమ జయం

జపం జనం




ఎస్. భరత్ నాయక్,
రావి చెట్టు బాలల సంఘం, కొండాపురం

# జింక

ఒక అందమైన అడవి, అందులో చాలా జంతువులు ఉండేవి.

ఒకసారి అడివిలో పరుగు పందెం పోటీలు పెడితే అందులో పులి, సింహం, కుందేలు , జింక తోడేలు చిరుత మొదలైనవి పోటీ పడినాయి.

పోటీలో ఈ జంతువులు ఒకదాని మించి మరొకటి పోటీపడి వేగంగా పరుగు తీసాయి.

ఎవరు ఎంత వేగంగా పరుగు తీసిన చివరకు జింక గెలుపొందినది.

అడవిలో జంతువులు జింకను గౌరవించి మంచి బహుమతిని అందజేశాయి.

ఒక రోజు పులి ఆకలితో , అడవిలో తిరుగుతూ తిరుగుతూ జింకను చూసింది. జింక భయంతో పారిపోసాగింది, పులి వెంటనే దానిని వెంబడించింది.

జింక పదేపదే పులి వైపు చూడడం, భయంతో పరుగు తీయడం ఇలా చివరకు జింక పులికి దొరికిపోయింది.

ఆఖరి క్షణంలో జింకకు అనిపించింది. పరుగు పందెంలో గెలిచాను కానీ జీవితం పందెంలో ఓడిపోయాను అని బాధపడి పోయింది. చివరకు పులికి ఆహారమైనది.

జింక లాగా చాలామంది తెలివిగా చురుకుగా ఎదుగుతుంటారు. కానీ ఏదో ఒక ఓటమి కలిగితే దానిని పదే పదే తిరిగి చూసుకుంటూ మదనపడుతూ తమ జీవితం పాడు చేసుకోవడం జరుగుతుంది.

కానీ అలా కాక కొందరు తమ ఓటములను మరచి, బలాలను తెలుసుకుని తిరిగి పుంజుకొని వేగంగా జీవితంలో గెలుపొందుతారు.

జి నవ్య శ్రీ , ఏడవ తరగతి,
నెమలి బాలల సంఘం , వెంకటరెడ్డి పల్లి.

1 ఎర్రటి పండు మీద ఈగైనా వాలదు ఏమిటది?

2. ఒకటే తొట్టి రెండు పిల్లలు ఏమిటది?

3. నల్ల కుక్క కు నాలుగు చెవులు ఏమిటది?

4. దేహమెల్ల కళ్ళు దేవేంద్రుడు కాదు , నరవాహనము లేక నడిచిపోలేదు తనకు జీవం లేదు కానీ జీవుల్ని చంపు ఏమిటది?

5. కొమ్ములుంటాయి కానీ ఎద్దు కాదు అంబారి ఉంటుంది కానీ ఏనుగు కాదు ఏమిటది?

6 ఆకే లేదు నీరు తాగదు నేల మీద పాకదు ఆ తీగ పేరేమి?

7. నీటిలో ఉంటే ఎగిరి పడతాను
నేల మీదకి రాగానే కూలపడతాను.

8. నన్ను మీరు కొలవగలరు నా గురించి మాట్లాడగలరు
నన్ను బట్టి మీరూ ఏమి చేయాలో నిర్ణయించుకుంటారు
కానీ నన్ను తాగలేరు ఆపలేరు?

9. నాకు ఆహారం వేస్తే పెద్దగా అవుతాను నీరు పోస్తే తక్కువ అవుతాను నేను ఎవరిని?

10. మా తాత రెండు ఎద్దులు తెస్తే ఒకటి తిరుగుతుంది ఇంకొకటి తిరగదు.?

11. నాకు బోలెడంత ఆకలి ఏమైనా తినిపిస్తే వెంటనే లేచి కూర్చుంటా ఎండినవైతే మరి ఇష్టం అవి ఇవి తిని ఉత్సాహంతో ఎగిసిపడతా నీళ్లు మాత్రం తాగించకూడదు?

ఎం. విక్రమ్. నల్లూరు, హెచ్. కార్తికేయ గుట్టూరు
కె. కవిత, మరువ పల్లి, సి.హర్షవర్ధన్, ఎం.చందన, నల్లూరు

జవాబులు: 1 నిప్పు , 2. వేరుశనగ , 3. లవంగం , 4. వల , 5. నత్త , 6. కరెంటు తీగ , 7. కెరటం , 8. సమయం , 9. అగ్గి , 10. తిరగలి , 11. మంట,

## చిలిపి ప్రశ్నలు

1: భార్యను పూలలో పెట్టి చూసుకునేవాడు.
– పూల వ్యాపారి

2: అమ్మాయిల ముందు ధైర్యంగా విజిల్ వేసేది.
– ట్రాఫిక్ కానిస్టేబుల్

3: భయం లేకుండా అమ్మాయిలకు లవ్ లెటర్ ఇచ్చేది. – పోస్ట్ మ్యాన్

4: షూట్ చేసిన శిక్ష పడనివాడు. – ఫోటోగ్రాఫర్

5: తన దగ్గరకు వచ్చే వాళ్ళ రక్తం కళ్ళు చూసేవాడు .
– ల్యాబ్ టెక్నీషియన్

6: ఎన్ని డబ్బులు ఉన్నా ఖర్చు పెట్టలేని నిస్సహాయుడు.
– బ్యాంక్ క్యాషియర్

7: పెట్రోల్ లేకుండా టూవీలర్ మీద వెళ్ళగలిగేది
– సైకిల్

వి.శ్రీ కరణ్ , 5 వ తరగతి
మందారం బాలల సంఘం,
ఇస్లాపురం, పెనుకొండ

**తండ్రి:** చింటూ కుళాయి ఆపేయ్ నీళ్లు పోతున్నాయి.
ఇలా అయితే తర్వాత తరాలకు మిగలవు.

**కొడుకు:** ఓకే నాన్న

**తండ్రి:** ఇంట్లో లైట్లు ఫ్యాన్లు అన్ని ఎందుకు ఆన్ చేసావ్
తర్వాత తరాల కోసం ఆదా చేయాలి

**కొడుకు:** అన్ని ఆపేసాను హ్యాపీ నా

**తండ్రి:** అదేంట్రా చదువుకోకుండా పడుకున్నావ్

**కొడుకు:** నాకు అంత స్వార్థం లేదు నాన్న తర్వాత తరాల వాళ్లకోసం కరెంటు ఆదా చేస్తున్న అంతే.

వి.శ్రీకరణ్, ఐదవ తరగతి,
మందారం బాల సంఘం, ఇస్లాపురం.

the timbaktu collective
life, we celebrate you

కింది వాటిని కలుపుతూ పదాలను రాద్దాం! కలపగా వచ్చిన పదాలను ఎక్కువ సార్లు చదువుదాం! ఈ పదాలు నోటికి వచ్చే వరకు పలుకుతూ,రాద్దాం!

తా, చా, పా, లా, రా — వు
______
______
______
______
______

ప — లుకు, సుపు, రువు, రుపు, రులు
______
______
______
______
______
______

బ — లం, రువు, తుకు, డాయి, డవ, లగం
______
______
______
______
______
______

సా — దు, కు, లు, రం, న
______
______
______
______
______
______

బి. తనుశ్రీ ,గోనిమేకలపల్లి
రామగిరి,నెప్రూూ బాలల సంఘం



కె. కృష్ణ చైతన్య,
జనని బాలల సంఘం, తురకలా పట్నం

# వేగం

ఒక గ్రామంలో నవీన్ అనే మంచి పిల్లవాడు ఉండేవాడు. వయసు కేవలం 13 ఏళ్ళు. అతనికి బండి అంటే మోజు! కాళ్లకింద చక్రం తిరుగుతూ,గాలిలో ఊగిపోతూ వెళ్లాలనిపించేది.

ఒక రోజు తన స్నేహితులతో కలిసి బండి నడపడం నేర్చుకున్నాడు."వాహ్! నేను కూడా హీరోలాగా బండి నడిపేస్తున్నా!" అనుకున్నాడు నవీన్.

ఆదివారం వచ్చింది. స్నేహితులతో కలిసి ఒక చిన్న పర్యటనకు వెళ్లాలని నిర్ణయించారు. "వేగంగా వెళ్దాం!" అన్నాడు నవీన్. అందరూ ఆనందంగా బండ్లు నడపసాగారు.

అయితే నవీన్ బండికి బాగా వేగం పెంచేశాడు. ఒక్కసారిగా ఒక మలుపు వచ్చింది. నవీన్ బ్రేక్ వేయలేకపోయాడు. అప్పుడు బండి అదుపుతప్పి అతను కింద పడిపోయాడు.


అతని శరీరం ఇంకా బలంగా తయారవ్వలేదు కాబట్టి... తీవ్రంగా గాయపడ్డాడు. అందరూ చూస్తుండగానే... అతను కన్నుమూశాడు.
ఆ సంఘటన చూసిన స్నేహితుల హృదయాలు దు:ఖంతో నిండిపోయాయి.
తల్లిదండ్రులకు కడుపుకోత అయినది.

వేగం బాగుండచ్చు, కానీ జాగ్రత్త లేని వేగం చాలా ప్రమాదం!
చిన్న వయసులో బండి నడపకూడదు.
మన ప్రాణాలు విలువైనవి. తల్లిదండ్రుల ప్రేమ మనకెంతో అవసరం.

మనమంతా సురక్షితంగా ఉండాలి, బాధ కలిగించకుండా బుద్ధిగా జీవించాలి!

ఎస్. భరత్ నాయక్, సహకారం
శిరీష మొగ్గ వాలంటీర్.

కింది గేయాలను అభినయంతోటి  బాగాపాడుదాం!.
మనకు నచ్చిన లయతోటి ఎక్కువ సార్లు పాడుదాం!



ఉగాది పండుగ వచ్చింది
నవ  కాంతులు తీసుకొచ్చింది

వేకు జామున వేశాము
తల స్నానం చేశాము
కొత్త బట్టల మేము వేశాము

మామిడి తోటకు వెళ్ళాము
మామిడికాయల కోశా ము

వేప చెట్టు ఎక్కాము
వేప పూత తెచ్చాము

బెల్లం చింతకాయ తెచ్చము
ఉప్పు కారం పెట్టాము
ఉగాది పచ్చడి చేసాము

ఇంట్లో అందరికీ పంచాము
అందరూ హాయిగా తిన్నాము

ఆరు రుచులను ఆస్వా దించాము
ఆనందంగా గడిపాము

బి.జ్ఞాన దీపిక,  5వ తరగతి
కంబాలపల్లి,
వీరేశలింగం బాలల సంఘం

# వేసవి కాలం

వేసవి కాలం వచ్చింది
వినోదాలు తెచ్చింది

సెలవులు మాకు ఇచ్చారు
స్నేహితులంతా కలిశాము

మామిడి తోట కి వెళ్ళాము
మామిడికాయల కోసాము

ఉప్పు కారం వేసాము
అందరు కలిసి తిన్నాము

తోట యజమాని చూశాడు
కర్ర పట్టుకుని తరిమాడు
తుర్రు మని జారుకున్నాం

హర్షవర్ధన్. యామిని ,నరేంద్ర ,అస్మిత




లక్ష్మి: పరీక్షకి వెళ్తూ దేవుడికి మొక్కావా?
లడ్డు: మొక్కా నమ్మా
లక్ష్మి: ఏమని మొక్కావు
లడ్డు: నాతో పాటు నా పక్కనే ఉన్న శీను
కూడా ఫెయిల్ అవ్వాలని మొక్కాను

డి. నిహారిక,
ఝాన్సీ బాల సంఘం
మాదాపురం.

టీచర్: మీకు ఎన్నిసార్లు చెప్పాలి హోంవర్కు
చేయనివారిని ఇంటికి పంపిస్తానని.
కిట్టు: మీరు ఇలాగే చెప్తున్నారు టీచర్ ఒక్కరోజైనా
పంపడం లేదు ఈ రోజైనా పంపండి టీచర్

దీక్ష
బాలగంగాధర్ తిలక్ బాలల సంఘం
కుంటిమద్ది

కింది బొమ్మకు నచ్చిన రంగులు వేద్దాం!
బొమ్మ మొత్తం రంగులతోటి నింపుదాం!



# పదవినోదం



| | | | | |
|---|---|---|---|---|
| 1 ను | 2 | | ■ | 3 ఆ |
| ■ | | ■ | 4 | |
| 5 క | | 6 ప్ర | ■ | |
| | ■ | | | 7 ది |
| 8 మా | | | ■ | |

## ఆధారాలు

**అడ్డం :**

1. సబ్బును తెగ రుద్దితే ఏమొస్తుంది
4. గీత మరో విధంగా
5. పొలంలో తొలగించేది
7. బాధ మరో రూపం తిరగబడింది
8. దేవుళ్ళ మెడలో వేసేవి

**నిలువు:**

2. జోబుగుడ్డ (కర్చీఫు )
3. చివరి రోజు
5. పెన్నా?
6. వ్యూహము బహువచనం

## నిజమైన స్నేహం – నేనే చెట్టు!–

"నన్ను నరకవద్దమ్మా!"
అంటోంది చెట్టు ముద్దుగా.
"నన్ను ప్రేమిస్తే చాలుగా
నీకు సుఖమే అందించేనుగా

వానను కురిపిస్తానుగా
చల్లని నీడిస్తానుగా
తీయటి పండునై రుచిగా
తిండిపండుగ చేస్తానుగా



తాజా గాలినై ఊపిరిగా
నీ తోడునై నిలుస్తానుగా
నీ అవసరాలకు నేనే తోడుగా
ప్రకృతి నేస్తంగా – నేనే మేటి స్నేహిందగా!"

## ఒక్క అక్షరం మార్పుతో తెలుగు పదాల చమత్కారం



1. ఇంట్లో కట్టుకునేది. – గ____
2 తొక్కుడు బిళ్ళ ఆటలు గీసేది. – గ____
3. పశువులు మేత,నీళ్లు తాగడానికి కట్టేది .– గా____
4. ధాన్యం నిలువ ఉంచేది. – గా____
5 ఒక ఆయుధం. – గ____
6. ఒక గొప్ప కథను చెప్పడానికి. – గా____
7. ఆపలేని ప్రమాదం. – గం____
8. చొక్కాకు ఉండేది. – గుం____
9. నీటి వేగం వల్ల చెరువుగట్టుకు పడేది. – గం____
10. ప్రాంతం లేదా దుంప గురించి చెప్పడానికి. – గ____

## గేయం

వచ్చాడొచ్చాడు మా తాత
లడ్డు మిఠాయి తెచ్చాడు



ఏమి లడ్డు తెచ్చాడు
తిరుపతి లడ్డు తెచ్చాడు

ఏమి మిఠాయి తెచ్చాడు
నేతి మిఠాయి తెచ్చాడు

ఇంట్లో అందరికీ పంచాడు
ఎన్నెన్నో ఊసులు చెప్పాడు

వి.గీత . ఆరవ తరగతి
ఇస్లాపురం, పెనుగొండ మండలం
మందార బాలల సంఘం

the timbaktu collective
life, we celebrate you

జనరల్ నాలెడ్జ్ తెలుసుకుందాం! నేర్చుకుందాం!
జీవనాన్ని సులభతరం చేసుకుందాం!






# తెలుసుకుందాం ...

1. దేవాలయాలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఏది?
జ: తమిళ నాడు
2. నదులు లేని దేశం ఏది? జ: సౌదీ అరేబియా
3. ప్రపంచంలోకెల్లా ఆపిల్ పంట ఎక్కువగా ఏ దేశంలో పడుతుంది?
జ: చైనా
4. ప్రపంచంలోకెల్లా అతి చిన్న పక్షి ఏది?
జ: హమ్మింగ్ బర్డ్
5. కెన్యా స్వాతంత్ర దినోత్సవ ఎప్పుడు?
జ. డిసెంబర్ 16
6. మహిళలకు ఓటు హక్కు కల్పించిన తొలిదేశం ఏది? జ: న్యూజిలాండ్
7. అంతరిక్షంలోకి వెళ్ళిన మొదటి భారతీయుడు ఎవరు? జ: రాకేష్ శర్మ
8. ప్రపంచంలో అత్యంత లోతైన సరస్సు?
జ: బై కాల్ సరస్సు
9. మానవ శరీరంలోఅతిపెద్ద అవయవం ఏది?
జ: చర్మం
10. భారతదేశంలో అతిపెద్ద దేవాలయం?
జ: అక్షరధామం

అమరేంద్ర కిరణ్,
మందారం బాలల సంఘం, ఇస్లాపురం

1. మన దేశ జాతీయ పక్షి ఏమిటి?
( ) కోకిల ( ) నెమలి
( ) గుడ్లగూబ ( ) కాకి
2. నీరు మూడవ రూపం ఏమిటి?
( ) గాలి ( ) ఆవిరి
( ) రసం ( ) నూనె
3. జవహర్‌లాల్ నెహ్రూ పిల్లలలో ప్రాచుర్యం పొందిన పేరు ఏమిటి?
( ) బాబు నెహ్రూ ( ) జవహర్ అంకుల్
( ) చాచా నెహ్రూ ( ) నెహ్రూ బాబు
4. సూర్యుడు ఉదయించే దిశ ఏది?
( ) పశ్చిమ ( ) ఉత్తరం
( ) దక్షిణం ( ) తూర్పు
5. మన దేశ జాతీయ జెండాలో ఎన్ని రంగులుంటాయి?
( ) రెండు ( ) నాలుగు
( ) మూడు ( ) ఐదు



పిల్లలు మనము రకరకాల వాహనాల్లో ప్రయాణం చేస్తూ ఉంటాం.
రకరకాల వాహనలు చూస్తూ ఉంటాంకదా? వాటి వెనక రకరకాల రంగులతో నెంబర్ బోర్డులు ఉంటాయి కదా, అవి అలా రకరకాలుగా ఎందుకు ఉంటాయో ఎప్పుడైనా ఆలోచించారా!


ఆలోచించకున్న పర్వాలేదులే ఎందుకంటే మనకు చిన్నారి నేస్తం ఉంది కదా అన్నీ తెలియజేయడానికి.
తెల్ల ప్లేట్ మీద నలుపు రంగులో రాసిన నెంబరు గలవి సొంత వాహనాల కోసం వాడుతారు.

పసుపు పచ్చ ప్లేట్ మీద నలుపు రంగులో రాసిన నెంబరు గలవి టాక్సీలు, క్యాబులు, ట్రక్కులు లాంటి రవాణా వాహనాలకు వాడుతారు.

నలుపు రంగు ప్లేటు మీద పసుపు రంగు రాసిన నెంబర్ గలవి అద్దెకు ఇచ్చే వాహనాలకి ఉంటాయి.
ఆకుపచ్చ రంగు ప్లేటు మీద తెలుపు రంగుతో రాసిన నెంబర్ గలవి ఎలక్ట్రిక్ వాహనాలకి వాడుతారు.


నీలం రంగు ప్లేటు తెలుపు రంగుతో రాసిన నెంబరు గలవి విదేశీ ప్రభుత్వ నుంచి వచ్చే ముఖ్యమైన వ్యక్తుల వాహనాలకు వాడతారు.

ఎరుపు రంగు ప్లేటు మీద తెలుపు రంగుతో రాసిన నెంబర్ గల వాహనాలు టెంపరరీ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలకు వాడతారు.
నలుపు రంగు ప్లేటు మీద ఆరో మార్క్ ఉండి తెలుపు రంగుతో నెంబర్ రాసి ఉంటే అవి మిలిటరీ వాహనాలకు వాడుతారు.




ఎరుపు రంగులో ప్లేట్ ఉండి మూడు సింహాల గుర్తు ఉన్న ప్లేటు రాష్ట్రపతి రాష్ట్ర గవర్నర్ వాహనాలకు వాడతారు.
అలాగే నెంబర్ మొదలేటప్పుడు కొన్ని లెటర్ ఉంటాయి.అవి ఎందుకంటే అది ఏ రష్టం వాహనం అని తెలియజేస్తుంది.
ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ APతో ,కర్ణాటక KA తో, తమిళనాడు TNతో ,తెలంగాణ TG,మహారాష్ట్ర MH తో , ఉత్తరప్రదేశ్ UP తో,మధ్యప్రదేశ్ MP,ఛత్తీస్గఢ్ CG తో,నాగాలాండ్ NL తో మొదలవుతుంది.
ఇలా మొదలయ్యి తర్వాత రిజిస్ట్రేషన్ నెంబర్ ఉంటుంది.

పిల్లలు సమాచారం తెలుసుకున్నారు కదా ఇక ఎప్పుడైనా మీరు ప్రయాణించేటప్పుడు గమనించండి.
మనం ఎక్కడికైనా వెళ్ళినప్పుడు మన చుట్టుపక్కల ఉండే, కనిపించే వాటిని గమనించి పెద్దలను అడిగి తెలుసుకోవడం అలవాటు చేసుకుందాం సరేనా!






సేకరణ:
గుణ, డ్రైవర్, సి.కె. పల్లి
సహకారం : అలివేలమ్మ ,
చిగురు టీం.

the timbaktu collective

# బాలల హక్కులు

**14 సంవత్సరలలోపు బాలలను ఏ పనిలో పెట్టుకొని పని చేయించినా చట్టరీత్యా నేరం.**





**14 నుంచి 18 సంవత్సరలలోపు కౌమార బాలలను ప్రమాదకరమైన పనులలో పెట్టుకొని పని చేయించినా చట్టరీత్యా నేరం.**





## బాల్యంలో బాల బాలికలిద్దరికి సమానంగా ఇంటి పనులు నేర్పించాలి!



## బాల బాలికలిద్దరికి సమాన హక్కులు అందించాలి!



**డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ - DCPU, జిల్లా స్త్రీ & శిశు అభివృద్ధి సంస్థ**

**చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - CRAF**





# గ్రీష్మ ఋతువు

## summer season

అందరూ బాగున్నారా పిల్లలూ?
మనం "ఎండాకాలం" గురించి తెలుసుకుందాం!

**గ్రీష్మ రుతువు అంటేనే ఎండా కాలం!**
ఇది సంవత్సరంలో చాలా వేడి ఎక్కువగా ఉండే కాలం. రోజురోజుకీ ఉష్ణోగ్రత పెరుగుతుంది.

మన భూమి నిప్పుల కొలిమిలా మారి పోతోంది. మనుషులకే ఈ వేసవి ఇంత కష్టంగా ఉంటే, అడవుల్లో ఉండే జంతువుల పరిస్థితి చాలా భయంకరంగా ఉంటుంది.

జంతువుల పరిస్థితి ఎలా ఉంటుంది అంటే వాటికి తినడానికి ఆహారం ఉండదు, త్రాగడానికి నీరు దొరకదు, వేసవి నుంచి తప్పించుకోవడానికి నీడ కూడా ఉండదు. చాలా జంతువులు తమ నివాసాలను వదిలి వెళ్ళిపోతున్నాయి.



కొన్ని చిన్న పక్షులు, కీటకాలు, సరీసృపాలు (ఉదాహరణకి పాములు, తేల్లు) వేడికి తట్టుకోలేక ప్రాణాల్ని కోల్పోతున్నాయి.



కొన్ని జంతువులకు పిల్లలు కూడా పుడతాయి. ఈ సమయంలో వాటికి ఆహారం త్రాగడానికి నీరు దొరకడం చాలా కష్టం. మనం ఊహించలేనంత అవస్థలు పడుతున్నాయి అవి.



### మనం చేయగలిగిన పనులు ఏంటి?

వేసవిలో మన ఆరోగ్యం కోసం నీళ్లు ఎక్కువగా తాగడం, చల్లగా ఉండే చోట ఉండడం వంటి జాగ్రత్తలు తీసుకుంటాం కదా! అలాగే మన చుట్టూ ఉన్న పక్షులు, జంతువులు కూడా ఆరోగ్యంగా ఉండేందుకు మనం కొంత సహాయం చేయాలి.



### చేయగలిగే మంచి పనులు:

మన ఇంటి ఎదురుగా లేదా బాల్కనీలో ఒక చిన్న గిన్నెలో శుభ్రమైన నీటిని పెట్టాలి – పక్షులు త్రాగడానికి.

చెట్ల చుట్టూ నీరు పోయాలి. నమ్మండి, చిన్న జంతువులకు ఇది చాలా ఉపయోగపడుతుంది.

ఒక చిన్న పాత్రలో కొన్ని ధాన్యాలు లేదా పంచదార కలిపిన వన్నీ పెట్టండి. కొన్ని పక్షులు అవి తినగలవు.

పాత ప్లాస్టిక్ బాటిల్స్ లేదా మట్టి కుండీలను నీటి తుంపరలుగా మారిస్తే జంతువులకు చల్లదనం లభిస్తుంది.

ఎద్దైనా జంతువు బలహీనంగా కనిపిస్తే పెద్దవాళ్లకి చెప్పండి. అవసరమైతే వాటికి సహాయం చేసేందుకు అనేక ప్రాణి సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి.



ఎస్. ముఖేష్ ,
కల్పవల్లి టీం .

# మా స్కూలు

భలేగ ఉంటది మా స్కూలు
బలె బాగుంటది మా స్కూలు
వరల్డ్ లోనే నెంబర్ వన్
వండర్ ఫుల్ మా స్కూలు

ప్రకృతి ఒడిలో ఉంటుంది
పరిశుభ్రంగా ఉంటుంది
చుట్టూ చెట్లూ కొండలు వాగులు
వాటే వండర్ మా స్కూలు

ఆటలతోనే పాఠాలు
పాటలతోనే పరీక్షలు
ఆటలు పాటలు నాటికలు
విసుగనిపించని పీరియడ్లు

ఎపుడూ తిట్టని మాస్టర్లూ
అసలే కొట్టని టీచర్లు
హుషారుగుండే పాఠాలు
విశాలమయ్యే హృదయాలు


పిక్నిక్ తీసుకెళతారు
ఫోర్టులు చూపెడుతారు
పొలాలు ఫ్యాక్టరీలింకా
ఎన్నో స్థలాలు చూపెడతారు


కథలూ కబుర్లు చెబుతారు
పళ్ళూ చాక్లెట్లిస్తారు
అన్నిట్లోనా ముందుకు నడిచే
అవకాశం కలిగిస్తారు

ఫ్రెండ్లీగా ఉంటారు.
ప్రేమతో మాట్లాడిస్తారు
అమ్మానాన్నల తరువాత
అలాంటి వాళ్ళనిపిస్తారు

– వి.ఆర్.శర్మ,
ఉపాధ్యాయులు, హైదరాబాద్.

బాగాపాడుకుందాం! ఎక్కువ సార్లు నోటికి వచ్చే వరుకు పాడుకుందాం!





వన్సిక, పెనుకొండ.

అమ్మ అన్నది
ఒక కమ్మని మాట
అది ఎన్నెన్నో తెలియని
మమతల మూట "2"

అంగడి లో దొరకనిది
అమ్మ ఒక్కటే
అందరికీ ఇలవేల్పు
అమ్మ ఒక్కటే
"అమ్మ అన్నది"
మురిపాలను లాలించే
ముద్దు గణపతి
కుమరయ్యను లాలించే
తల్లి పార్వతి
"అమ్మాన్నది"

లేగ దూడ పిలుపుని
గోమాతని అడుగు
బిడ్డ పోరు వినగానే
తల్లి మనసు తరుగు
"అమ్మఅన్నది"

సేకరణ ఉషారాణి

కింది పదాలను గీతలో తగిన విధంగా రాద్దాం.

నగరం గరం

కింది కథ చదివి, కథకు అనుగునంగా మీకు నచ్చిన విధంగా బొమ్మ గీద్దాం!

కథకు బొమ్మలు గీయండి.

ఒక రాజ్యంలో అజేయుడు అనే రాజు ఉండేవాడు. అతడు చాలా బలవంతుడు చుట్టుపక్క రాజ్యాల మీద దండెత్తి తన రాజ్యాన్ని విస్తరింప చేసుకున్నాడు. అదేవిధంగా ప్రజలను కూడా బాగా పాలించేవాడు.అతని కొడుకు విజయుడుకి తన తండ్రికి ఉన్న రాజ్య కాంక్ష నచ్చలేదు.

మరలా కొంత కాలానికి వెళ్లి చూస్తే అక్కడ ఒక్క చెట్టు కూడా లేదు అప్పుడు రాజకుమారుడు ఆశ్చర్యంతో భటుల ద్వారా సమాచారాన్ని కనుగొన్నాడు మర్రినీడన ఆడుకుని దాని ఊడలు పట్టి ఉయ్యాల లూగే గొర్ల కాపరి పిల్లలు వాటిని పీకి పారేశారు.

ఒకరోజు విజయుడు వేటకు వెళుతుండగా నగరం బయట ఒక పెద్ద ఊడలమర్రి చెట్టు చూశాడు. అది చూడగానే తన తండ్రి గుర్తుకొచ్చాడు.

ఆ మర్రి ఆక్రమించిన చుట్టుపక్కల ఏ మొక్క మొలవలేదు. ఆ మర్రిని కొట్టి తగలబెట్టి అది ఆక్రమించిన స్థానంలో అనేక మొక్కలను నాటించి ఇంటికి తిరిగి వచ్చాడు.

అని భటులు చెప్పారు. అప్పుడు విజయుడు తను చేసిన తప్పు తెలుసుకుని అక్కడ మరొక మర్రి చెట్టును నాటించి దానికి కంచె ఏర్పాటు చేసి తన తండ్రిని ద్వేషించటం మానుకున్నాడు.

నీతి: పెద్దలు ఏది చేసినా ఆలోచించి చేస్తారు. అందులో ఏదో ఒక గొప్ప విషయం దాగి ఉంటుంది.

# ప్రయోగం

## నీటిపై సూది తేలుట



### కావలసిన వస్తువులు:

ఒక గ్లాస్ నీరు , చిన్న కాగితపు ముక్క, సూది.

### ప్రయోగం ఎలా చేయాలి:

మొదటగా, గ్లాస్‌లో నీటిని పోయండి. సూదిని నేరుగా నీటిలో వేయండి. అది వెంటనే మునిగిపోతుంది.
ఇప్పుడు ఒక చిన్న కాగితపు ముక్కను నీటిపై నెమ్మదిగా వేద్దాం.
ఆ కాగితం మధ్యలో సూదిని నెమ్మదిగా పెట్టండి.
కాగితం కాస్త మునిగిన తర్వాత, సూది నీటిమీద తేలిపోతుంది!

### మనం గమనించేదేమిటి?

మొదట సూదిని నీటిలో నేరుగా వేయగానే అది మునిగిపోతుంది.
రెండవసారి కాగితంపై ఉంచినప్పుడు సూది నీటిమీద తేలుతుంది!

### ఎందుకు ఇలా జరుగుతుంది?

నీటి మీద ఒక పొర ఉంటుంది. అది చర్మంలా బలంగా ఉంటుంది. దీనిని ఉపరితల తన్యత అంటారు.
ఈ ఉపరితల తన్యత వల్ల సూది నీటిమీద తేలిపోతుంది.
అది చాలా తేలికగా ఉంటే. కాగితం నీటిని తడుస్తూ కాస్త మునిగిపోయినా, సూది మాత్రం తేలిపోతుంది.

### మేము నేర్చుకున్నాం:

నీటిలో ఏ వస్తువు నేరుగా వేస్తే అది మునిగిపోతుంది.
అదే వస్తువును జాగ్రత్తగా, కాగితం మీద ఉంచితే, అది తేలిపోతుంది. ఇది నీటి ఉపరితల తన్యత వల్ల జరుగుతుంది.



రుత్విక్ సాయి, అరుణ్,
8వ తరగతి, సి.కె.పల్లి మండలం

**బొమ్మల ఆధారంగా ఊహించి కథ రాయండి.**



........................................

........................................

........................................

........................................

........................................

........................................

........................................

........................................

........................................

........................................



ఒకప్పుడు... ఒక రాజ్యంలో మంచి మనసున్న రాజు, మంచి రాణి ఉండేవారు. వాళ్లు ఇద్దరూ ఎంతో స్నేహంగా ఉండేవారు.

Once upon a time..There was a kind king and a lovely queen. They were the best of friends!

ఒక రోజు రాణి నవ్వుతూ అడిగారు: "ఒక్కసారి వేటకి వెళితే ఎలా ఉంటుంది? నీవు ఏం తెస్తావో చూడాలి!"

One day, the queen smiled and said, "Why don't you go hunting once? I want to see what you bring!"

రాజుగారు నవ్వుతూ, "సరే! వెళ్తాను!" అన్నారు. మరుసటి రోజు ఆయన తన విల్లు తీసుకుని అడవిలోకి వెళ్లారు.

The king smiled and said, "Okay! I'll go!" The next morning, he took his bow and went into the forest.

అడవిలో నిదానంగా నడుస్తూ ఉండగా, అకస్మాత్తుగా ఒక పెద్ద పులి ఎదురయ్యింది!

He walked slowly between the trees... and suddenly, a huge tiger appeared!

"అయ్యో!" అని అరుస్తూ రాజుగారు వెనక్కు పరుగెత్తారు! రాణి అడిగారు: "ఏమైంది? ఏమైనా తీసుకువచ్చావా?"

"Aaaah!" the king shouted and ran back to the palace! The queen asked, "What happened? Did you bring anything?"

రాజు చెప్పారు "నేను పులిని చూశాను. అది కూడా నన్ను చూసింది! అందుకే పారిపోయాను!"

The king said,"I saw a tiger... but it saw me too! So I ran!"

రాణి నవ్వుతూ చెప్పారు: "ఇక వేట వద్దు! బదులుగా చేపలు పట్టుకో!"

The queen laughed and said, "No more hunting! Try fishing instead!"

మరుసటి రోజు రాజుగారు వల తీసుకుని చెరువు దగ్గరకు వెళ్లారు.వల వేసారు. చిన్న చిన్న చేపలు అందులో చిక్కిపోయాయి!

So the next day, the king went to the pond with fishing net. He threw the net into the water. Tiny little fish were caught!

కానీ ఆ చిన్న చేపలు నిట్టూర్చాయి:" ఓ రాజుగారు, దయచేసి మమ్మల్ని వదిలేయండి! మేము ఈ చెరువులో చాలా సంతోషంగా ఉన్నాం!

But the little fish spoke in sweet voices,"Oh kind king, please let us go! We love living in this pond!"

"రాజుగారి గుండె కరిగిపోయింది. నవ్వుతూ వాటిని తిరిగి నీళ్లలో వదిలేశారు.

The king felt soft-hearted and let them go back into the water.

అప్పటి నుంచి వాళ్లు వేట మానేశారు. చేపలతో కథలు చెబుతూ కాలం గడిపారు! వాళ్లు సంతోషంగా జీవించారు.

From that day, they stopped hunting and told stories to the fish. And they lived happily ever after.

– కె. సౌమ్య , 7వ తరగతి , గోనిమేకలపల్లి
హంస బాలల సంఘం



# లాజికల్ రీజనింగ్

కింది సమస్యలకు ఒకదానితో ఒకదానికి లాజికల్ సంబంధం ఉంటుంది. దాని ఆధారంగా తెలివితేటలు వాడి సమాధానాలు రాయడం.

(అ). కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.
(అ) పతి (ఆ) గతి
(ఇ) మూతి (ఈ) మతి

(ఆ). 7, 14, 21, ______ ,35 సిరీస్ ను పూర్తి చేయండి.
(అ) 42 (ఆ) 28 (ఇ) 56 (ఈ) 49

(ఇ). రెండంకెల మిక్కిలి చిన్న సంఖ్యకు తరువాత వచ్చు సంఖ్య?
(అ) 100 (ఆ) 99
(ఇ) 10 (ఈ) 11

(ఈ). 'స్వయంగా వెలుగు నిచ్చేది' ______
(అ) చంద్రుడు (ఆ) సూర్యుడు
(ఇ) కుజుడు (ఈ) గ్రహం

(ఉ). కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.
(అ) జాబిలి (ఆ) వెన్నెల
(ఇ) చందమామ (ఈ) నెలవంక

(ఊ) కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.
(అ) తెలుసు (ఆ) నలుసు
(ఇ) పిలుసు (ఈ) అలుసు

(ఎ). కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.
(అ) పది (ఆ) మది
(ఇ) గది (ఈ) నది

(ఏ). 6453298లో 5 యొక్క స్థానవిలువ?
(అ) 5 వేలు (ఆ) 5వందలు
(ఇ) 5పదులు (ఈ) 50 వేలు

(ఐ). చతురస్రములో మొత్తం భుజాల సంఖ్య?
(అ) 3 (ఆ) 2
(ఇ) 4 (ఈ) 5

(ఒ). కింది వానిలో సరి ప్రధాన సంఖ్య మరియు కనిష్ఠ ప్రధాన సంఖ్య ?
(అ) 2 (ఆ) 3 (ఇ) 1 (ఈ) 4

(ఓ). కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.
(అ) మొసలి (ఆ) జలగ
(ఇ) చేప (ఈ) తేలు

(ఔ) గుణం అంటే అర్థం ?
(అ) బుద్ధి (ఆ) వీరత్వం
(ఇ) చెడు (ఈ) శాంతం

(అం) డిసెంబరు నెల యొక్క రోజుల సంఖ్య?
(అ) 28 (ఆ) 30
(ఇ) 31 (ఈ) 29

# ఇంగ్లీష్ - వింగ్లీష్

**Did అనేది గత కాలంలో ప్రశ్నలు అడగడానికి ఉపయోగించేటప్పుడు ఎలాగో నేర్చుకుందాం!**

ప్రధాన క్రియ ( Verb ) ను వర్తమాన కాలం రూపంలో (base form) ఉంచాలి. గత కాల రూపం వాడకూడదు.

వాక్యం నిర్మాణం (Sentence Structure) :

Did + Subject + Verb (base form) + Other words?

## Examples :

- **Did you eat breakfast?**
  మీరు అల్పాహారం తిన్నారా?
- **Did she go to school yesterday?**
  ఆమె నిన్న పాఠశాలకు వెళ్ళిందా?
- **Did he call you last night?**
  అతను నిన్న రాత్రి మీకు కాల్ చేశాడా?
- **Did they watch the movie?**
  వారు సినిమా చూశారా?
- **Did you complete your homework?**
  మీరు మీ గృహపని పూర్తి చేశారా?
- **Did it rain yesterday?**
  నిన్న వర్షం పడిందా?
- **Did the bus come on time?**
  బస్సు సమయానికి వచ్చిందా?
- **Did you like the food?**
  మీకు ఆ ఆహారం నచ్చిందా?
- **Did you go to school?**
  మీరు పాఠశాలకు వెళ్లారా?
- **Did he eat lunch?**
  అతను మధ్యాహ్న భోజనం చేశాడా?
- **Did she call you?**
  ఆమె మీకు కాల్ చేసిందా?
- **Did they come home?**
  వారు ఇంటికి వచ్చారా?
- **Did we win the game?**
  మనం ఆటలో గెలిచామా?
- **Did it work properly?**
  అది సరిగ్గా పనిచేసిందా?

## కింది వాక్యాలను వీలైనన్ని ఎక్కువ సార్లు పైకి చదవండి

Exercise :

| | | | |
|---|---|---|---|
| Did | I<br>You<br>We<br>They | go<br>learn<br>speak<br>read<br>watch<br>teach<br>clean | ? |

మీరు ఇలాంటి వాక్యాలు రాయడానికి ప్రయత్నం చేసి చూడండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

| | | | |
|---|---|---|---|
| Did | She<br>He<br>It | go<br>learn<br>speak<br>read<br>watch<br>teach<br>clean | ? |

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________



బి. జ్ఞానదీపిక ఐదో తరగతి కంబాలపల్లి
వీరేశలింగం బాలల సంఘం



ఎం.గౌతమి , ఐదో తరగతి, బ్రాహ్మణపల్లి ,
అడవి తల్లి బాలల సంఘం.



ఎం.తరుణ్ తేజ్,
నాలుగో తరగతి,
రామచిలుక బాలల సంఘం,
వి.జి.పాళ్యం, పెనుకొండ.



రాఘవేంద్ర నాయక్,
పెద్దమ్మతల్లి బాలల సంఘం, సుద్దకుంటపల్లి.



పి.చంద్రకళ, నారనాగేపల్లి.



హెచ్. నిఖిల్ ,ఏడవ తరగతి ,
అంబేద్కర్ బాలల సంఘం



ఎన్. సుదీప్,మూడో తరగతి,చిన్న మొగలాయి పల్లి,
చిరుత బాలల సంఘం



డి. హారిక, చిన్న మొగలాయి పల్లి,
చిరుత బాలల సంఘం



పెద్దిరాజు ,మూడో తరగతి,
చిన్న మొగలాయి పల్లి,
చిరుత బాలల సంఘం



జె .పవన్ చరణ్, ఐదో తరగతి, చిన్న పల్లి ,
సింహం బాలల సంఘం.



బి.అంజలి, 9వ తరగతి,
మదర్ థెరిసా బాలల సంఘం ,
ఏడుగుర్రాళ్లపల్లి



బి.సుబ్రహ్మణ్యం, ఎనిమిదో తరగతి,
చంద్రుడు స్వామి బాలల సంఘం,
అక్కంపల్లి గ్రామం, రామగిరి మండలం.




ఎం.మహేష్ ,
ఆరో తరగతి,
ఎం.సి.పల్లి,
వినాయక
బాలల సంఘం.



పి. దర్శన్, ఏడవ తరగతి ,
ఆర్.నాగిరెడ్డిపల్లి,
సీతాకోక బాలల సంఘం



హెచ్.కార్తికేయ, ఏడో తరగతి,
మదర్ తెరిసా బాలల సంఘం.



కోకిల ,మొగ్గ వాలంటీర్



మానస సాయి, నక్షత్ర బాలల సంఘం,
పెనుగొండ.



టీ. శైలజ, నాలుగో తరగతి, తెలుగు బాలల సంఘం.



ఎం.తరుణ్ తేజ్, నాలుగో తరగతి, వెంకటగిరి పాలెం,
రామచిలక బాలల సంఘం.



అనూష, ఐదో తరగతి, గరిమేకలపల్లి



డి. జోషిత రెడ్డి, ఐదో తరగతి, నెమలి బాలల సంఘం



డి భాగ్యశ్రీ, ఆరో తరగతి, శ్రీ రామ బాల సంఘం



మహీధర్ నాయక్, సిద్ధగుంటపల్లి ,
పెద్దమ్మతల్లి బాలల సంఘం.



# ఆంధ్ర ఖర్జూరం
## – ఈత చెట్టు –





హలో! చిన్నారి నేస్తం పాఠకులారా!
నేను ఈత చెట్టును, అరకేసి కుటుంబానికి చెందిన స్థానిక జాతికి చెందుతాను. నన్ను ఆంగ్లములో Date plum, Date-sugar palm, Indian wild date, Indian winepalm, Silver date palm, Sugar date palm, Sugar palm, Wild date అని, శాస్త్రీయంగా ఫీనిక్స్ సిల్వెస్ట్రిస్ అంటారు.

శాఖలు లేకుండా ఒకే ఒక్క కాండంతో, దాదాపుగా 5 నుంచి 10 మీటర్లు ఎత్తు వరకు పెరుగుతాను. నా యొక్క ఆకారం గొడుగు వలె కనిపిస్తుంది మరియు దాదాపుగా 40 సెం.మీ. వ్యాసం వరకు పెరుగుతాను.

నా యొక్క పత్రాలు 1 మీ. వృంతముతో 4 మీ. పొడవు వరకు పెరుగుతాయి.

ప్రతి సంవత్సరం ఏప్రిల్ – జూన్ మాసాల మధ్య ఫలాలను అందిస్తాను.
నా యొక్క ఫలాలు దీర్ఘ వృత్తాకారంలో ఉంటాయి. ఇవి మొదట ఆకుపచ్చ రంగులో తర్వాత పరిపక్వత దశలో పసుపు నుంచి ఎరుపు రంగులో కనిపిస్తాయి. ఇవి తినటానికి వగరుతో మృదుమధురంగా ఉంటాయి.
నేను పొటాషియం, సోడియం, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, కాపర్, జింక్ మరియు ఐరన్ వంటి ఖనిజాలను కల్గియుంటాను. వీటితో పాటుగా B3, C విటమిన్లను కల్గియుంటాను. సాంప్రదాయ వైద్యంలో నా యొక్క వివిధ భాగాలను ఔషధాలగా ఉపయోగిస్తారు.

ముఖ్యంగా కడుపు నొప్పి, జ్వరాలు, స్పృహ కోల్పోవడం, మలబద్ధకం, గుండె సమస్యలు, పంటి నొప్పులు, నాడీ బలహీనత మరియు హెల్మింథియాసిస్ వ్యాధులు చికిత్సకు ఉపయోగిస్తారు.
అదనంగా నన్ను గాయపరిచి నా నుంచి తియ్యని మరియు పులుపుతో కూడిన ఒక ద్రవ పదార్థమును సంగ్రహించి, పానీయముగా స్వీకరిస్తారు. దీనిని నీర, కళ్ళు అని అంటుంటారు. దీని ద్వారా వారి యొక్క శరీర ఉష్ణోగ్రత తగ్గును. ఈ ద్రవ పదార్థాన్ని ముడి పదార్థంగా తీసుకుని, ఒక తియ్యటి పదార్థమును తయారు చేయుదురు.
ఈ పదార్థాన్ని బెల్లం అని అంటారు. దీనిని రకరకాల ఆహార పదార్థాలలో ఉపయోగించెదరు. అంతేకాకుండా నా యొక్క శరీర భాగాలలో మరియు ఉత్పత్తుల్లో చాలా రకాల ఔషధ గుణాలు ఉన్నట్లుగా కనుగొన్నారు.

నా యొక్క శరీర భాగాలు అయినటువంటి కాండం, ఆకులు మరియు బర్రలను ఉపయోగించి వివిధ రకాల వస్తువులను ( దూలాలు, తీర్లు, పరకలు, చాపలు, బుట్టలు, గంపలు) తయారు చేస్తారు. అలాగే గృహ నిర్మాణం (గుడిసె, కొట్టం, పాక) మరియు గృహోపకరణాల కోసం ఉపయోగిస్తారు.

నేను కోగిర, కంభాలపల్లి, శ్యాపురం, ముష్టికోవెల, గువ్వలగొందిపల్లి, అక్కంపల్లి, పోలేపల్లి మరియు రామగిరి ప్రాంతాలలో ఉన్న కల్పవల్లి కమ్యూనిటీ సంరక్షణ ప్రాంతంలో సహజ సిద్ధంగా పెరుగుచున్నాను. నాలాగే మన పరిసర ప్రాంతాలలో చాలా రకాల స్థానిక జాతుల మొక్కలు పోషకాలు మరియు ఔషధాలు కల్గి ఉన్నాయి. వాటిని గుర్తించి, సంరక్షిస్తారని ఆశిస్తున్నాను.




రచన: పాండవ గంగాధర్,
రీసర్చ్ అసోసియేట్,
కల్పవల్లి ప్రోగ్రాం,
టింబక్టు కలెక్టివ్, చెన్నేకొత్తపల్లి.



ఎస్. రాహుల్ , ఆరో తరగతి, సింహం బాలల సంఘం, చిన్నపల్లి, చెన్నై కొత్తపల్లి మండలం.











**పిల్లల కోసం పిల్లల ద్వారా రూపొందించిన పత్రిక!**


చిరునామా : టింబక్టు కలెక్టివ్, మోడల్ స్కూలు దగ్గర, చెన్నేకొత్త పల్లి(గ్రా)(పో)(మం), శ్రీ సత్యసాయి(జిల్లా), ఆంధ్రప్రదేశ్- 515 101

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
9704039108


the timbaktu collective
life, we celebrate you